# కొత్తకోణం

మల్లెపల్లి లక్ష్మయ్య

ఎమెస్కో

# ఇందులో...


**ప్రజాస్వామ్యం - మానవ హక్కులు**

వ్యథార్తులను వెక్కిరించకండి! .... 13
అగ్రరాజ్యంపై 'నల్ల' నెత్తుటి మరక .... 17
'అభద్రత'తోనే అబద్ధాల మేడలు .... 21
'ప్రముఖుల'తోనే ప్రజలకు తంటా .... 25
సడలుతున్న మౌఢ్యం సంకెళ్లు .... 29
ఆధిపత్యం కోసం ఆరాటం .... 33
సమతకు సరైన బాట 'కోటా' .... 37
జీవించే హక్కే వేదవాక్కు .... 41
మంచుకోటలో మహిళా రాజ్యం .... 45
ముప్పులో నవ్య భారత ధర్మం .... 49
హక్కుల పతాకానికి సలాం .... 53
నిలదీస్తేనే దారికొస్తారు .... 57
నిర్బంధపు నిశిలో ఆశా గానం .... 61
చరిత్రను తిరగరాస్తున్న మహిళ .... 65

**దళిత జీవితం - చరిత్ర**

అట్టడుగు ఆక్రందనలు వినాలి! .... 71
స్వచ్ఛ భారత్ పునాదిరాళ్లు..! .... 75
పదవులే సామాజిక న్యాయమా? .... 79
పోరాట చైతన్యదీప్తి 'కోరేగావ్' .... 83
మధ్యతరగతి మౌనం వీడాలి .... 87
ఎక్కివచ్చిన మెట్లనే మరుస్తారా? .... 91
ఆ కంచెను కత్తిరించాలి .... 95
ఇది భిక్ష కాదు... సమాజానికి రక్ష! .... 99
దళితజాతి చరిత్ర సమస్తం... .... 103
వీరబాహుడు విప్లవిస్తే..! .... 107
నిషేధం వేటు... సమానతకు చేటు .... 112

ఉరికంబానికీ ఉంది వివక్ష .... 116
పోరాటాలతో పదునెక్కిన చట్టం .... 120
ఇది సాంస్కృతిక నిరంకుశత్వం .... 124
అసహనంపై సాహిత్యాగ్రహం .... 128
భిన్నత్వం జాతీయ జీవనాడి .... 132
పదే పదే అదే ధిక్కారం తథ్యం .... 136
జ్ఞానానికి సంకెళ్లు, జాతికి సవాళ్లు .... 141
హస్తిన చిచ్చు దృష్టి మరల్చే ఉచ్చు .... 145
కులాన్ని దోచుకునే కుట్రా? .... 150

**అంబేద్కర్ - అంబేద్కరిజం**

జనహితం.. ఐక్యతాబంధం .... 157
'పూనా'లోనే జరిగింది ద్రోహం .... 161
ఆచరణే అసలు నివాళి .... 165
కులం మూలంపై తొలివేటు .... 169
సమతా విప్లవ దార్శనికుడు .... 173

**మార్క్సిజం - సోషలిజం**

'యూరో'ను జయించిన 'హీరో' .... 179
'పొత్తుల'బాట వీడని కామ్రేడ్లు .... 183
'అప్పులోళ్ల కూటమికి చుక్కెదురు' .... 187
కులాన్ని మరచి దారి విడిచి..? .... 191
ఒకే జెండాకు అంకితం .... 195
నిరంతర విప్లవ స్ఫూర్తి .... 199
కత్తి అంచున కలంతో కవాతు .... 203

**అభివృద్ధి నమూనాలు**

చెరువుకు చేటు... బతుకుపై వేటు .... 209
బతుకమ్మ నిండు 'చెరు'వైంది .... 212
చెరువు జాడలో నీరటి నీడ .... 216
ఆదివాసీలు ఈ దేశపౌరులేనా? .... 220
తెలంగాణ పద్దు... 'సంక్షేమం' పొద్దు .... 224
సాగుభూమికి 'బకాసుర' చెర .... 228
పట్నవాసం రైతుకు శాపం .... 232

| | | |
|---|---|---|
| ఇది సకల జనుల సంక్రాంతి | .... | 236 |
| అవినీతి ఈనాటి రాజనీతి | .... | 240 |
| గల్ఫ్ గాలి మేడల గాయాలు | .... | 244 |
| **విద్య-వైద్యం** | | |
| కూటికి కొరగాని కోట్ల చదువులు! | .... | 251 |
| సమూల సంస్కరణే శరణ్యం | .... | 255 |
| రాస్‌ను మరిచారు సరే....? | .... | 259 |
| డబ్బు జబ్బు వైద్యానికి 'చికిత్స' | .... | 263 |
| సామాజిక న్యాయ శిల్పి బీఎస్ | .... | 269 |
| **సామాజిక విప్లవ దార్శనికులు** | | |
| ప్రజాస్వామ్య స్వాప్నికుడు కొఠారి | .... | 273 |
| దళిత జన 'భాగ్య' విధాత | .... | 277 |
| చిరస్మరణీయులారా! వందనాలు!! | .... | 281 |
| కారు చీకట్లలో చైతన్య దీప్తులు | .... | 285 |
| రెక్కవిప్పిన స్వేచ్ఛా పతాక | .... | 290 |
| ప్రవక్త జీవితం, సందేశం - శాంతి | .... | 294 |
| నల్లజాతి 'తెల్ల'గొడుగు | .... | 298 |
| భక్తిమార్గానికి చరిత్ర బలి | .... | 302 |
| దేశభక్తికి అసలు చిరునామా | .... | 306 |
| హక్కుల ఉద్యమ పతాక | .... | 310 |
| కులం హజంపై ఎలుగెత్తిన గళం | .... | 313 |
| **ఆర్థికం - బడ్జెట్‌లు** | | |
| బడ్జెట్లను మింగే 'బ్లాక్ హోల్స్' | .... | 319 |
| అసమానతలతో అనర్థం తథ్యం! | .... | 323 |
| సంక్షేమానికి నిధుల క్షామం | .... | 327 |
| 'కాగ్' కారాదు తప్పనిసరి తంతు | .... | 331 |
| **బౌద్ధం** | | |
| అమరావతి పేరు... ప్రజలపై పోరు | .... | 337 |
| బౌద్ధం తొలి సామాజిక విప్లవం | .... | 341 |
| 'సంతోషం' శరణం గచ్ఛామి | .... | 345 |
| నేడు అదే సమధర్మ పథం | .... | 349 |

# వ్యథార్తులను వెక్కిరించకండి!

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 మనిషికి జీవించే హక్కును - గౌరవంగా జీవించే హక్కును ప్రసాదించింది. మనిషికీ జంతువుకీ జీవించే విషయంలో ఉన్న తేడాను గమనించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలను హెచ్చరించింది. ఎటువంటి ఆధారం లేని, ఆదరణ లేని వ్యక్తులకు నీడనివ్వడానికి షెల్టర్లను నిర్మించాలనీ అందులో అన్నిరకాల మౌలిక సౌకర్యాలను కల్పించాలనీ ఆదేశించింది. ఏ వ్యక్తీ కూడా రోడ్ల మీద, దుర్భర స్థితిలో ఉండకూడదని కూడా సుప్రీంకోర్టు హెచ్చరించింది.

ఆకలి. పేగులు లుంగలు చుట్టుకుపోయే ఆకలి. ఒంటిమీద చింకి పేలికైనా లేని దారిద్ర్యం. చిట్టచివరికి శవాన్ని పూడ్చి పెట్టేందుకు సైతం అడుక్కుంటున్న ఇంటి ఇల్లాలు. 'ఏం ఎందుకు? వాళ్లెందుకు చనిపోతున్నారు? తినడానికి బ్రెడ్ ముక్కలేదా?' ఫ్రెంచి మహారాణి ప్రశ్నించింది. 'అవును బ్రెడ్ లేకనే చనిపోతున్నారు' రాజప్రాసాదంలోని సిబ్బంది నుంచి వచ్చింది సమాధానం. 'అలా అయితే పేస్ట్రీ (కేక్) తినమని చెప్పండి' అంటూ ఫ్రెంచి రాణి చేసిన వ్యాఖ్యలో అపహాస్యం, అధికార దురహంకారం ధ్వనించాయి. అవివేకమైన, అహంకార పూరితమైన ఈ వ్యాఖ్యే ఫ్రెంచి విప్లవాగ్నిని రగుల్కొల్పింది. రాచరిక వ్యవస్థ పునాదులను కూకటివేళ్ళతో పెకిలించింది. తిరుగుబాటుకు ఆజ్యం పోసింది.

అది 1770వ సంవత్సరం మధ్యకాలం. ఫ్రాన్స్ ప్రజలు ఆకలితో అల్లాడుతోన్న సందర్భం. వరుస కరువులతో విలవిల్లాడుతున్న జనం ఒక పక్క, విలాసాల్లో తేలియాడు తున్న ఫ్రెంచి రాజకుటుంబం మరోపక్క. అప్పుడే ఆకలిచావులపై జరిగిన చర్చలో మహారాణి వ్యాఖ్యలు ఫ్రెంచి విప్లవానికి నిప్పునందించాయి. ఆనాడు ఫ్రాన్స్‌లో ఉన్న ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితులకు ఫ్రెంచి మహారాణి వ్యాఖ్యలు తోడైనాయన్నది చరిత్ర చెప్పిన సత్యం. ఫ్రెంచి విప్లవానికి తాత్వికతను అందించిన మహా మేధావి, రాజకీయ తత్వవేత్త, రచయిత, సంగీత విద్వాంసులు జాన్ జాక్ రూసో ఈ విషయాన్ని స్వీయ చరిత్ర కన్ఫెషన్స్‌లో ప్రస్తావించాడు. ఈ ఉదంతం ఫ్రెంచి ప్రజలను ఆలోచింపజేసింది.

జూలై 14, 1789న ప్రారంభమైన ఫ్రెంచి విప్లవం 1799 వరకు సాగింది. ఫ్రాన్స్‌నే కాదు, యూరప్ మొత్తాన్నీ ప్రపంచాన్నీ ప్రభావితం చేసిన గొప్ప విప్లవం అది. పారిస్ కమ్యూన్‌లో కమ్యూనిజం తొలకరి జల్లులే ఆ పోరాటాలు.

## ఆకలినీ, దారిద్ర్యాన్నీ పరిహసిస్తారా?

ఆకలినీ, దారిద్ర్యాన్నీ పరిహసిస్తే ఏం జరిగిందో చరిత్ర స్పష్టంగా చెబుతోంది. అలాంటి పరిహాసం నేటి సినీ ప్రపంచంలో పునరావృత్తం కావడం ఒళ్లు గగుర్పొడిచేలా చేసింది. కండల వీరుడి కండకావరానికి మద్దతుగానో, లేక లక్షలాది మంది ప్రేక్షకుల అభిమాన హీరో సల్మాన్‌ఖాన్ నిజ జీవితంలోని నటనకు ప్రతిస్పందించో తెలియదు కానీ, ఆ ముంబై గాయకుడు అభిజిత్ భట్టాచార్య చేసిన వ్యాఖ్యలు ఈ దేశంలో పేదవాడి పట్ల కలవారికున్న నీచ మైన స్వభావాన్ని తేటతెల్లం చేశాయి. ఫుట్‌పాత్ మీద పడుకున్నవారిపై నుంచి కారు నడిపి ఒకరి మరణానికీ, మరికొంతమంది గాయపడడానికీ కారణమైన బాలీవుడ్ నటుడు సల్మాన్‌కు న్యాయస్థానం ఐదేళ్ల శిక్ష వేసిన సందర్భంగా అభిజిత్ భట్టాచార్య ఆవేశంతో ఊగిపోయి ఈ వ్యాఖ్యలు చేశాడు. "రోడ్లమీద కార్లు, కుక్కలు మాత్రమే తిరుగుతాయి. వీళ్ళకేంపని అక్కడ పడుకోవడానికి? అటువంటప్పుడు జరిగే సంఘటనకు శిక్షపడడం అన్యాయం" అన్న అభిజిత్ వ్యాఖ్యలు అనాలోచితమైనవి మాత్రమే కాదు. డబ్బు మత్తులో చిత్తవుతున్న వేనవేల బడాబాబుల మనస్తత్వానికి మచ్చుతునకలు. సల్మాన్ నేరం కంటే ఈ వ్యాఖ్య పదింతలు ఎక్కువ నేరపూరితమైనదని నేను భావిస్తున్నాను. అది ఉద్దేశపూరితంగా చేసిన వ్యాఖ్య కాకపోవచ్చు. కానీ నిష్కారణంగా నిరుపేదల ప్రాణాలను తీయడాన్ని తేలికగా తీసివేయడం, అల్పంగా భావించడం ప్రమాదకరం.

ఫ్రెంచి విప్లవానికి ముందు రాజకుటుంబం ప్రజల అవస్థలను సవ్యమైన దృష్టితో పరిశీలించి, పరిష్కారాలను వెదికి ఉంటే పరిస్థితి అంత దూరం వెళ్ళేది కాదు. రాజకుటుంబం ఘోరమైన చావుకి గురయ్యేది కాదు. ఏదైనా ఒక సంఘటన జరిగితే, కారణాలను వెదికి, సమస్య పరిష్కరించడానికి పూనుకోవడం మనవల్ల కాకపోతే, దానికి సహకరించడం, అది కూడా చేత కాకపోతే కనీసం సానుభూతితోనైనా సమస్యను అర్థం చేసుకోవడం విజ్ఞుల పని. అంతేకానీ అగ్నికి ఆజ్యం పోసినట్టు ఆకలి, అవమానం, అన్యాయంతో రగిలిపోయే పేదల పట్ల మూర్ఖంగా ప్రవర్తించడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం అహంకారులు చేసే పని. అభిజిత్ లాంటి వాళ్లు చేసే వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవని భావించటం లేదు. ఈ వ్యాఖ్యలకు ఒక స్వభావం ఉన్నది. పేదల పట్ల ద్వేషం, కోపం, అపహాస్యం దాని లక్షణం. ఎప్పుడైనా పేదలు, దిక్కులేని వాళ్ళ, అన్నార్తుల చర్చ వస్తే వీళ్లు నిలువెల్లా రగిలిపోతారు. కానీ ఫుట్‌పాత్‌ల మీద, ఇతర పబ్లిక్ ప్రైవేట్ స్థలాల్లో తలదాచుకుంటున్న లక్షలాది మంది